గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 14-06-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-06-14 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-06-15 | 2022-06-16 | 2022-06-17 | 2022-06-18 | 2022-06-19 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 6.0 | 22.0 | 6.0 | 18.0 | 50.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.6 | 34.0 | 33.6 | 33.4 | 32.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.6 | 24.2 | 24.4 | 24.0 | 23.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 72 | 80 | 74 | 82 | 90 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 50 | 62 | 52 | 64 | 68 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.0 | 6.0 | 5.0 | 6.0 | 6.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 289 | 259 | 252 | 270 | 252 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 8 | 6 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ విత్తుటకు ఇంకా సమయమున్నందున వర్షం కురిసి నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున రైతులు లోతుడుక్కులు చేపట్టి వేరుశనగ విత్తుటకు కొనుటకు నేలను దున్ని విత్తన కాయలను వొలిచి విత్తన శుద్ధి చేసి సిద్ధం చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ 3 గ్రా./కేజి (లేక) టెబుకోనజోల్ 1 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నారు మడులు పోసుకొన్న రైతులు నారు పీకే వారం రోజుల ముందర కార్బోఫ్యురాన్ 3జి గుళికలు సెంటుకు 160 గ్రా. చొప్పున వెదజల్లుకోవాలి. • నారు మడులు గట్టిగ వున్నప్పుడు నారు తీత కష్టమై వేరు తెగే అవకాశం ఉన్ననందున నారు పీకే వారం రోజుల ముందర సెంటుకు 4-6 కిలోల జిప్సంను వేసుకొని ఆ తరువాత నారు తీయాలి. |
| ఫింగర్ మిల్లెట్ | • ప్రస్తుతం అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున వర్షాధారంగా చిరు ధాన్యపు పంటలు విత్తే రైతులు జూన్ రెండో పక్షం నుంచి జులై మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. • విత్తే ముందు 10-12 గంటల సేపు గింజలు నానబెట్టి, ఆరబెట్టి పొలంలో పలుచగా వెదజల్లుకోవాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | ప్రస్తుతం కూరగాయ పంటల్లో నల్లి మరియు ఎర్రనల్లి ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా డైకోఫాల్ 3 లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

**ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:**

| ఇతరులు (మట్టి/ భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| భూమి తయారీ | • ప్రస్తుతం అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున లోతు దుక్కులు చేసేందుకు తగినంత తేమ ఉన్నట్లయితే రెండు మడకల రెక్క నాగలి పళ్ళ నాగలి ఉపయోగించి లోతు దుక్కులు చేసుకుని తదుపరి సబ్ సాయిలర్ తో ప్రతి 2 మీటర్లకు ఒక సాలు చేయడం వల్ల 45-60 సెం లోతు వరకు భూమి లోపలి పోరా పెకిలించబడి వర్షాకాలంలో నీరు బాగా ఇంకి తేమ ఎక్కువ రోజులు నిల్వ ఉండే అవకాశం ఉంటుంది. |